RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి216 పేజీలు 04 గురువారం22 జనవరి2026





## ట్యాంక్ బండ్‌పై ఆంధ్రా వాళ్ల విగ్రహాలు తీసేస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ ఫోన్ ట్యాపింగ్ విచారణ అనేది గుంపుమేస్త్రీ, గుంటనక్క ఆడుతున్న డ్రామా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకవిత మాట్లాడుతూ, 'తెలంగాణ ఫస్ట్ అనేదే మా నినాదం. తెలంగాణ మంచి కోసం పనిచేసిన వారు ఏ పార్టీలో ఉన్న వారి స్ఫూర్తిని తీసుకుంటాం. వారి నుంచి మేము కచ్చితంగా మాట్లాడతాం. దురదృష్టకరమైన విషయం ఏంటంటే ఇప్పటికీ కూడా ట్యాంక్ బండ్ పై మన తెలంగాణ వారి విగ్రహాలు లేవు. ఆంధ్రా నాయకుల విగ్రహాలు తీసేయమనటం లేదు. అవసరమైతే వాటిని కచ్చితంగా తీసేద్దాం. కానీ తెలంగాణ వారి విగ్రహాలు కచ్చితంగా ట్యాంక్ బండ్‌పై ఉండాలి. అలాగే జాగృతి లో యంగ్ స్టార్స్ ఉన్నారు. వారంతా కూడా ఉద్యమకారుల విగ్రహాలు చూసి స్ఫూర్తి పొందుతారు. ముచ్చర్ల సత్యనారాయణ గారి విగ్రహం ట్యాంక్ బండ్ వద్ద పెట్టాలి.' అని కవిత చెప్పారు.




## మున్సిపల్ ఎన్నికలకు మేం సిద్ధం



మన సాక్షి గొంతుక డెస్క్ మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్‌కు వోటేస్తే జిల్లాలు ఎత్తివేయటం ఖాయమని హెచ్చరించారు.

## మేడారం భక్తులకు హెలికాప్టర్ సేవలు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ టూరిజం శాఖ మేడారంలో భక్తులకు హెలికాప్టర్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. తాడ్వాయి మండలం ఎలుబాక నుండి మేడారం ఏరియల్ వ్యూ వీక్షించేందుకు హెలికాప్టర్ నడపనున్న టూరిజం శాఖ తాజాగా తెలిపింది. టూరిజం శాఖకు చెందిన జాయ్ సేవలను మంత్రి సీతక్క ప్రారంభించనున్నారు. కాగా, ఒక్కరికి 5000 వేల రూపాయలు చార్జీతో ఏడు నిమిషాలు హెలికాప్టర్‌లో ఏరియల్ వ్యూ వీక్షించే అవకాశం కల్పించారు.



## వైద్య కళాశాలల్లో డిజిటల్ తరగతులు



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రవ్యాప్తంగా 35 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అత్యాధునిక సాంకేతికతో డిజిటల్ తరగతులు నిర్వహించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఏటా 4,140 మంది వి ద్యార్థులు ఎంబీబీఎస్ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.

## తెలంగాణకు భారీ పెట్టుబడి



మన సాక్షి గొంతుక డెస్క్ ప్రపంచ ఆర్థిక వేదిక 2026 సమావేశాల్లో తెలంగాణ మరోసారి గ్లోబల్ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. క్లీన్ ఎనర్జీ, విమానయాన రంగాల్లో రూ.7 వేల కోట్లకు పైగా పెట్టుబడుల ప్రతిపాదనలు దావోస్ వేదికగా రాష్ట్రానికి లభించాయి.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణను మూడు ప్రత్యేక అభివృద్ధి జోన్లుగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. సేవల రంగానికి తయారీ రంగానికి వ్యవసాయం-గ్రీన్ ఎకానమీకి జోన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్‌లలో నిర్మిస్తున్న కొత్త విమానాశ్రయాల సమీపంలో ఎంఆర్వో కేంద్రం ఏర్పాటు చేయాలని సర్గాడ్ సీఈఓకు సూచించారు.వరంగల్, ఆదిలాబాద్ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు

# విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ కిషోర్ నాయక్



(మన సాక్షి గొంతుక), జనవరి 21,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రతి సమస్యను పరిష్కరించేదిశగా అడుగులు వేస్తున్న సర్పంచ్ కిషోర్ నాయక్..ఉదయం ఆరు గంటల నుండి తొమ్మిది గంటల వరకు వార్డు నెంబర్లు చెప్పినటువంటి సమస్యలను తెలుసుకునేందుకు స్వయంగా పర్యటిస్తున్నారు.బుధవారం 17వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, ఉపసర్పంచ్ కన్నిదారి రమేష్, పర్యటించారు..మసీద్ రోడ్డు పుట్టపర్తి సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న డ్రైనేజీ ప్రమాదకరంగా ఉండడంతో తక్షణమే మరమ్మతులు చేపట్టాలని తెలియజేశారు..అదే ప్రాంతంలో ఉన్నటువంటి ఒక వీధికి వెంటనే సిమెంట్ రోడ్డు వేయాలని ఆదేశించారు.ఉదయం తెల్లవారిన వెంటనే వీధి దీపాలు ఎక్కడ వెలుగుతూ కనిపించకూడదని పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారువీధుల్లో ఉన్న కరెంటు స్తంభాలకు విపరీతంగా ఇష్టానుసారంగా ఉన్న కేబుల్ కనెక్షన్స్ దృశ్యాలను చూసి విద్యుత్ అధికారులు పై అసంతృప్తి కనపరిచారు. తక్షణమే మేజర్ గ్రామపంచాయతీ సారపాకలో ఉన్న విద్యుత్ స్తంభాలకు ఉన్నటువంటి కేబుల్ కనెక్షన్ వైర్లు తొలగించేలా చర్యలు చేపడతామని తెలిపారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న గాలిపటాలు కూడా తీయలేని పరిస్థితిలో విద్యుత్ అధికారుల వైఖరి కనపడుతుందని తీవ్రంగా మండిపడ్డారు.ఒక్క విద్యుత్ స్తంభానికి ముప్పై కనెక్షన్స్ పెట్టి ఉండడం సరైన పద్ధతి కాదని దానివలన షార్ట్ సర్క్యూట్ జరుగుతుందని నిరుపేదలుగా ఉన్న ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రికల్ వస్తువులు షార్ట్ సర్క్యూట్ కి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తక్షణమే విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.




## కుంజా శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు...

**(మన సాక్షి గొంతుక )జనవరి 21,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు..**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామ పంచాయతీ ఎస్పీ బంజర గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంజా శ్రీను కుమార్తె కుంజా రమ్య (4 సం) అనారోగ్యంతో మంగళవారం నాడు మృతి చెందింది.. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గొల్లగూడెం సర్పంచ్ కొండ్రు సోమయ్య, ఉప సర్పంచ్ బొల్లినేని గణేష్ మృతిరాలు స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు.. ఈ కార్యక్రమంలో..కుంజా కాంతయ్య,పోతురాజు ముత్తయ్య,రాసాల రమేష్,దుబాకుల కృష్ణ,కోండ్రు సంధ్య,గోకినపల్లి సురేష్,గజ్జి లోహిత్,జక్కుల మనోజ్,తదితరులు పాల్గొన్నారు.




## పినపాక నియోజకవర్గ స్థాయి ఎన్టీఆర్ 6వ క్రికెట్ టోర్నమెంట్

**(మన సాక్షి గొంతుక) జనవరి 21,పినపాక ప్రతినిధి,గద్దల నాగేశ్వరరావు.** జనవరి 25 న పినపాక నియోజకవర్గ స్థాయి ఎన్టీఆర్ 6 వ క్రికెట్ టోర్నమెంట్ ను 25.01.2026 ఆదివారం నుండి అశ్వాపురం మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు దొడ్డా రమేష్ బాబు, రాయల రాజేష్ తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి,తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు పేరుతో గత ఐదు సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నాము అని... అలాగే ఈ సంవత్సరం కూడా కేవలం పినపాక నియోజకవర్గం లో ఉన్నటువంటి క్రీడా కారులకు మాత్రమే ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు..ఈ టోర్నమెంట్ కు మొదటి బహుమతి 25,000/-- రూపాయలు, ద్వితీయ బహుమతి 15,000/--రూపాయలను ప్రముఖ ఆస్పిరీయాలిటీ ఫౌండర్ అండ్ చైర్మన్ బోనం ప్రేమ్ చౌదరి,డైరెక్టర్ బోనం కిరణ్ చౌదరి గార్లు స్పాన్సర్డ్ చేస్తున్నట్లు తెలిపారు.. ఆసక్తి కలిగిన క్రీడా కారులు 23.01.2026 నాడు మధ్యాహ్నం



## మన ఊరి కాలేజీ మన పిల్లల భవిష్యత్

మన సాక్షి/మల్యాల, ఎన్, శ్రీనివాస్గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ జూనియర్ కళాశాలను బలోపేతం చేసే దిశగా మల్యాల గ్రామ పంచాయతీ పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామంలోని పదవ తరగతి పూర్తయిన విద్యార్థులందరూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే చేరేలా ప్రోత్సహించాలని పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.?ఈ మేరకు బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బొట్ల జయప్రసాద్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, విశాలమైన తరగతి గదులు, స్కాలర్?షిప్ సౌకర్యం వంటి ఎన్నో వసతులు ప్రభుత్వ కళాశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రైవేటు కళాశాలల్లో వేల రూపాయల ఫీజులు చెల్లించి ఆర్థిక ఇబ్బందులు పడే బదులు, సకల సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ కళాశాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తామన్నారు.



## శాస్త్రీయంగా జంతుగణన

**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి21** నాలుగు ఏళ్లకు ఒకసారి జరిగే ఆల్ ఇండియా టైగర్ ఎస్టి మేషన్ మెదక్ జిల్లా వ్యాప్తంగా అటవీ ప్రాంతాల్లో ముమ్మరంగా కొనసాగుతుంది.

ఈ సందర్భంగా మెదక్ అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అటవీశాఖ అధికారి జోజీ తో కలిసి ఉదయం పోచారం అభయాఅరణ్యం కింద ఉన్న బూరుగుపల్లి అటవీ ప్రాంతంలో శాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్న జంతు గణన ను పరిశీలించారు.మూడు రోజులపాటు మాంసాహార జంతువుల గణన తదనంతరం మరో మూడు రోజులపాటు శాకాహార జంతువుల గణన ఉంటుందని అదనపు కలెక్టర్ మేంచు నగేష్ తెలిపారు.జిల్లా అటవీశాఖ అధికారి జో జీ మాట్లాడుతూ..మెదక్ జిల్లాలో ఆరు రేంజ్ లు, 98 బిట్ ల లో మాంసాహార జంతు గణన కొనసాగుతుందన్నారు.. చిరుత పులులు ఎలుగుబంటి, నిల్ గాయి, కొండ గొర్రె తదితర జంతువుల పాదముద్రలను విసర్జితలు,జంతువుల వెంట్రుకలు,గోళ్ళు, తదితరాలను ఏం స్ట్రిప్ట్ యాప్ లో నమోదు చేస్తున్నారాని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ ఐ లక్ష్మణ్, డి టి చరణ్, ఎఫ్ ఆర్ ఓ మనోజ్ కుమార్ , డి ఆర్ ఓ వేణు ,ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### రామకృష్ణాపూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు

## స్వీకరించిన.. జె. శ్రీధర్




**మన సాక్షి గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్మంచిర్యాల జిల్లా** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా జె.శ్రీధర్ బాధ్యతలు తీసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూస్తానని ఎలాంటి రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లోనవ్వనని ప్రజల క్షేమమే నా కర్తవ్యమని ప్రజలు ఎప్పుడైనా తమ వద్దకు వచ్చి తమ యొక్క సమస్యలను పిటిషన్ ద్వారా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతురాజ్యం ఇందిరమ్మ రాజ్యంలోని రైతులకు న్యాయం జరుగుతుంది



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 21:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము కందుకూరు మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో వ్యవసాయ యాంత్రికరణ పథకం రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య పాల్గొనడం జరిగింది మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి లిఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన విధానంతో అదే విధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు రాష్ట్రంలోనే రైతులను రాజులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వేయమని అన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సూచనలతో రైతులందరికీ తగు న్యాయం జరుగుతుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య చెప్పడం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారి ఆలోచిస్తే, ఈ కొద్ది కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఎంత ప్రాధాన్యం ఇచ్చిందో స్పష్టంగా కనిపిస్తుంది. రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నరకం పంటలకు బోనస్, రైతుల ఇన్సూరెన్స్, పంట నష్టాలకు పరిహారం, విద్యుత్ సబ్సిడీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలతో పాటు ఇతర వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలను కలిపి, వ్యవసాయ రంగానికి అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని అన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణ నాయక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మార్కెట్ అధికారులు ఏడిఏ సుధారాణి, ఏవో లావణ్య ఎంపీడీఓ సరిత మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. పుష్ప దర్శన్.ప్రశాంత్, యుగంధర్ గాడ్, విష్ణువర్ధన్ రెడ్డి సురేందర్, కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన రైతులు తదితరులు పాల్గొన్నారు



## నందుపల్లి గ్రామంలో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించిన సర్పంచ్ దేశపాగా నరసింహ

**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 21:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వర మండల కేంద్రంలోని నందిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేశపగా నరసింహ ఆధ్వర్యంలో.. సీఎం కప్ క్రీడా పోటీలో ప్రారంభించడం జరిగింది 21-0126 నుండి 25-01-26 వరకు కొనసాగుతాయని తెలియజేశారు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని పిలుపునిచ్చారు, గ్రామీణ స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలో మన స్నేహ బంధాన్ని సూచిక గా నిలుస్తాయని నరసింహ అన్నారు గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను చూపి జాతీయ అంతర్జాతీయ క్రీడాల పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడాలు ప్రజల మధ్య సంబంధాలను పెంచడంతోపాటు సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని చెప్పారు యొక్క కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గ్రామస్థాయి క్రీడా కమిటీ చైర్మన్ ఉప సర్పంచ్ షేక్ ఏజాస్, వార్డు సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి జానయ్య పి నిరంజన్ మండల పరిషత్ స్కూల్ గ్రామస్థాయి క్రీడా కమిటీ కన్వీనర్ గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం జరిగింది

# గడప గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు చేరాయి: కేఎల్ఆర్



**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 21:)** రంగారెడ్డిజిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో కేఎల్ఆర్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఉచిత సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, రైతు రుణాల మాఫీ, సబ్సిడీలు అనేకం అందాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కార్యాలయంలో కందుకూరు మండల నాయకులు, సర్పంచులు, కో- ఆర్డినేటర్స్ తో ప్రత్యేకంగా కేఎల్ఆర్ సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... కందుకూరు మండలంలో కాంగ్రెస్ చాలా బలంగా ఉందని సర్వే నివేదికలు చెబుతున్నాయని చెప్పారు. ఎంపీటీసీ/ జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికలోనూ గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామని మరోసారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.సీనియర్ నాయకులు, సర్పంచులు, కొత్తగా పార్టీలో చేరిన నాయకుల మధ్య సమన్వయ లోపం ఉండొద్దని కేఎల్ఆర్ సూచించారు.కలిసికట్టుగా పని చేస్తే 16 ఎంపీటీసీ స్థానాలు, 1 జెడ్పీటీసీల్లో విజయం నల్లేరు మీద నడకేనని కిచ్చెన్నగారు ఆశాభావం వ్యక్తం చేశారు.బీజేపీ, బీఆర్ఎస్ ఎలాంటి అభివృద్ధి చేయకుండా జనాలను మభ్యపెట్టి, మాయ మాటలతో ఓట్లు కొల్లగొడుతున్నారని... మీడియా, సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని యువకులకు సూచించారు.ప్రతీ ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇల్లు పేద, మధ్య తరగతికి అందాయని కిచ్చెన్న గుర్తు చేశారు. విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి



**స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 21, (మనసాక్షి గొంతుక) :** స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.

బుదవారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదర్శవంతమైన అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు. మున్సిపాలిటీలోని 18వార్డులకు గాను 18వార్డులలో వార్డు కమిటీలను, పరిశీలకులను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచార బాధ్యతలను అప్పగించారు. కమిటీ సభ్యులు, పరిశీలకులు గెలిచే అభ్యర్థుల పేర్లను సూచించాలని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం 50కోట్లు తీసుకువచ్చిన విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్నివార్డులు కైవసం చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. వందశాతం విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య, చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, భూర్ల శంకర్, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాడ కైనా లేని జాబ్ క్యాలెండర్.....



**(మన సాక్షి గొంతుక) జనవరి 21,పినపాక, ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు.**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటానికి ఎన్నికల హామీల్లో భాగంగా సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు అని ప్రసంగాలతో ఊదరగొట్టి ఈ రోజు అధికారంలోకి వచ్చినంక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా వారి జీవితాలతో ఈ సర్కార్ ఆటలాడుకుంటుందని బుధవారం అశ్వాపురం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇంతవరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉపాధి కల్పించటంలో విఫలమైందని,జాబులు లేని జాబ్ క్యాలెండర్ ను అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసికూడా సుమారు 20 నెలలు అవుతుందని ఇంతవరకు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయినా యువతకి నిండా ఇరవై వేల ఉద్యోగాలు ఇవ్వటం కూడా చేతకాలేదన్నారు. గత ప్రభుత్వం పెట్టిన పరీక్షలకు,నోటిఫికేషన్లకు ఉద్యోగాలు ఇచ్చి మేము ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సాక్షాత్తు అసెంబ్లీ సాక్షిగా మంత్రి ప్రభుత్వ ఉద్యోగాలు అందరికీ ఇవ్వలేము అని చెప్పటం.. ఈ ప్రభుత్వ అసమర్ధ పనితీరుకు నిదర్శనం అన్నారు. ఎన్నికల ప్రసంగాల్లో ఢిల్లీ నుంచి పెద్దలను రప్పించి నిరుద్యోగ యువతి యువకులకు అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి ఇస్తామని మాట ఇచ్చి తప్పారన్నారు. చదువుకున్న యువకులను మోసం చేస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి ఈ ప్రభుత్వం నెట్టివేస్తున్నదని , ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని తప్పుడు హామీలు ఇచ్చి విద్యార్థి నిరుద్యోగ యువత భవిష్యత్తు అగమ్యగోచరం చేస్తుందని వారు ఆరోపించారు.రాజీవ్ యువ వికాసం అనే పథకాన్ని ప్రవేశపెట్టారని ఆ పథకం వికసించకుండానే ముగిసిపోయిన కథ అయిందని,తద్వారా నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రవేశ ప్రవేశపెట్టిన పథకం కూడా నీరుగారిందన్నారు. ఈ రాజీవ్ యువ వికాసం పథకానికి ఎంతో మంది పేద యువకులు,చదువుకున్న నిరుద్యోగులు ఎన్నో డబ్బులు ఖర్చు చేసి అప్లై చేసుకోవడం జరిగిందని,కానీ ఆ పథకాన్ని కూడా ఎత్తేశారని.ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ఇచ్చిన మాట ప్రకారం జాబులు ఉన్న జాబ్ క్యాలెండర్ ను రిలీజ్ చేయాలని, నిరుద్యోగ యువతియువకులను ఉద్యోగాలు కల్పించి,ఉపాధి కల్పించి ఆదుకోవాలని,లేని యెడల నిరుద్యోగులతో భవిష్యత్ కార్యచరణ ప్రణాళికలు చేసి ప్రభుత్వానికి యువకుల సత్తా ఏంటో తెలియజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# విబీజి రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి నడికుడా శివ

### ఉపాధి ఉసురు తీసే వీబీజీ రామ్ జీ నీ రద్దు చేయాలి - మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 21:)**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పొడుస్తూ మోడీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన వీబీజీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజి నరేగా) స్థానంలో మోడీ సర్కారు కొత్తగా తీసుకువచ్చిన వీబీజీ - రాంజీ 2025 వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ నేపథ్యంలో పిసిసి అధ్యక్షులు పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చిన క్రమంలో రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మహేశ్వరం మండలం గ్రామంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నడికుడ శివ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ స్వాతంత్రోద్యమ కాలపు జాతి నేతల పేర్లను నిస్సిగ్గుగా తొలగించేందుకు వెనకాడటం లేదంటూ మండిపడ్డారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకురావటం దుర్మార్గం అన్నారు, ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం మహాత్మునిపై విద్వేషం వెలగక్కుతుందన్నారు. మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు పేర్లు పెడుతుందన్నారు ఇది భారత దేశ లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు ఈ చర్యను బిజెపి ఆ ప్రజాస్వామిక పాలనకు పరాకాష్టగా పేర్కొనవచ్చున్నారు. వర్షాభావంతో కరువుకూరల్లో చిక్కుకున్న రైతు కూలీలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. నూతన చట్టం రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం మోపనుందన్నారు. మన రాష్ట్రాల సుమారు 2000 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు, 60 రోజుల పాటు ఉపాధి పనులపై నిషేధం రాష్ట్రాలపై భారం వేయడంతో ఉపాధి పని రోజులు తగ్గిపోతాయన్నారు, వ్యవసాయ సంక్షోభం పెరిగి మరిన్ని ఆత్మహత్యలకు దారితీస్తుందని వారు అన్నారు ఓవైపు మహాత్మా గాంధీ పేరు తొలగింపు మరోవైపు రాష్ట్రాలపై అదనపు భారం పడుతున్న ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నోరు మెదపకపోవడం చూస్తుంటే కేంద్రం వద్ద చేతకాని పిరికిపందల మారారా.. అన్నట్లు అనిపిస్తుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల ఆగ్రహానికి గురికాకముందే నూతన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా



**స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 21, (మనసాక్షి గొంతుక):**నూతనంగా ఏర్పడ్డ స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్ 6,7,8,9 వార్డులలో 4కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం, స్టేషన్ ఘన్‌పూర్ లో 3కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజిలు, గాంధీ విగ్రహం నుండి బస్టాండ్, రైల్వే స్టేషన్ వరకు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణం, శివునిపల్లిలోని 2,3,4,5 వార్డులలో 4కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం, మున్సిపాలిటీ పరిధిలో 7 కోట్లతో వరద కాలువల నిర్మాణానికి మొత్తం 18కోట్ల అభివృద్ధి పనులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీలో మొదటి విడతలో 7 కోట్లు, బుధవారం 18 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. మొత్తం 25కోట్ల పనులను ప్రారంభించుకున్నట్లు తెలిపారు. ఈ పనులన్నింటిని నెల రోజులలో పూర్తి చేసే విధంగా అధికారులు, కాంట్రాక్టర్లు పని చేయాలని సూచించారు. ఇంకో 25 కోట్లతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు మున్సిపల్ కార్యాలయం భవనం, టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వంటి పనులకు త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య, చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, తహసీల్దార్ వేంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ, అధికారులు, భూర్ల శంకర్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఐ డి సి. చైర్మన్ ఈద

మన సాక్షి గొంతుక ప్రతినిధి //కాల్వ శ్రీరాంపూర్ (మేడిద రవీందర్ రెడ్డి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్నపల్లె, గంగారం గ్రామం లోని మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఐ డి సి చైర్మన్ ఈద శంకర్ రెడ్డి. ఇటీవల మరణించిన సీనియర్ పాత్రకేయులు,బాలే శివప్రసాద్ గుండెపోటుతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. శివన్న సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, నిజాన్ని నిర్భయంగా రాసే సత్తా కలిగిన గొప్ప పాత్రికేయుడని, ఆయన సేవలను వారు కొనియాడారు. అలాగే గ్రామంలో మృతి చెందిన కుటుంబాలు నోముల కొమరమ్మ,పెండ్లి కొమురయ్య,కొమ్ము లచ్చయ్య,పెండ్లి కొమరమ్మ,గంగుల ఓదమ్మ,కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం పరిచారు. ఆయన వెంట మాజీ డైరెక్టర్ ముస్కు శ్రీనివాస్, బద్రి,కుస సతీష్,ఆవుల తిరుపతి,గొడుగు సంపత్, ముస్కె రవి,చీర ఓదెలు,రామస్వామి బండారి సంపత్, ముస్కు తిరుపతి, గొడుగు సతీష్, సంపత్, అచ్యుత్, అనుముల మల్లయ్య, ముస్కు కొండయ్య తదితరులు ఉన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలి

**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి21** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ,అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ, అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలి బుధవారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ సమావేశం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు ,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ తోపాటు జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. కుల నిర్మూలన జరగాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలని, బాధితులకు సత్వరమే పరిహారం అందించాలని, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్కోర్టును ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతికి చర్యలు చేపడుతున్నట్లు, బాధితులకు పోలీస్ శాఖ తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ లలో అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కరించాలని, జనవరి 26వ తేదీన అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని, బాధితులకు పరిహారం ఇవ్వడంలో ఆలస్యమైతుందని, ఎవరైనా బాధితుల పిల్లలు ఉంటే వారికి విద్య, వైద్యం అందించాలని, జిల్లాలో పౌర హక్కుల దినోత్సవం క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగారావు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి,తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, మెదక్ ఆర్డిఓ రమాదేవి, జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు







ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు సాయిరాం , గోపి నందేవ్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..వరుస చేరికలతో రాబోయే బిచ్కుంద మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు..ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విస్తృత మద్దతు లభిస్తోందని అనంతరం బిచ్కుందలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు భూమి పూజ చేశారు..ఈ కార్యక్రమాల్లో కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ , స్థానిక మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## బోరుమిత్ర మండల ఫ్రాంచేజి ఆఫీసు ప్రారంభం






**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**గుర్రంపోడు మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బోరుమిత్ర మండల ఫ్రాంచేజి ఆఫీసును బుధవారం నాడు స్థానిక సర్పంచ్ జాల యాదయ్య రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో బోరు బావులపై ఆధారపడి పని చేసే ఇలాంటి సాంకేతిక సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో బోరు మిత్ర నిర్వాహకులు కూన్ రెడ్డి లింగారెడ్డి, ప్రతినిధులు శశిధర్, సాయిరాజ్, వివేక్, శ్రీకాంత్, హేమంత్, మాధవరెడ్డి, గంగసాని రవీశ్వర్ బాబు స్థానిక నాయకులు రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల నిరసనలు అర్థరహితం




మన సాక్షి/మల్యాల ప్రతినిధి, ఎన్, శ్రీనివాస్బిజెపి మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో వీబి -జీఆర్ఎంజీ చట్టం 2025 కార్యశాల మల్యాలలో ని కొత్త సురేష్ ఫంక్షన్ హాల్ ఎక్స్ రోడ్ జరిగింది. ఉపాధి హామీ పథకం పేరు మార్చినందున బిజెపి ప్రభుత్వం గాంధీని మరోసారి హత్య చేశారని గాంధీ కుటుంబాన్ని అవమానించేందుకు రాజకీయంగా సోనియాగాంధీని ఎదుర్కొనే దమ్ము ధైర్యం మోడీకి లేనందున బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని కాంగ్రెస్ నాయకులు నిరసన చేయడం సిగ్గుచేటని వి జి ఆర్ ఏ ఎం చట్టం జిల్లా కో కన్వీనర్ రంగు భాస్కరాచారి మాట్లాడుతూలి కాంగ్రెస్ పార్టీ నాయకుల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ పథకం విషయంలో కేంద్రం రాష్ట్రాలపై ఎలాంటి బారం నెట్టడం లేదని పాత విధానాన్నే కఠినంగా అమలు చేస్తూ ప్రజల డబ్బుకు జవాబుతారితనం మరియు పథకంలో జరుగుతున్న అవినీతి నిర్మూలనకు మార్పులు తీసుకువస్తే కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోవడం లేదని అన్నారు. ఉపాధి కూలీల పని దినాలను 100 రోజుల నుండి 125 దినాలకు పెంచడమే కాకుండా కూలీల వేతనాన్ని కూడా పెంచిందని అన్నారు. ఉపాధి హామీ కూలీల జీతాలు నూరు శాతం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని ఈ పథకంలో రాష్ట్రాల వాటా మెటీరియల్ ఖర్చులు 25% పరిపాలన ఖర్చులు 25% పథకం ప్రారంభం నుండే ఉన్నాయని ఇది కొత్త విధానం కాదన్నారు. గతంలో నకిలీ జాబ్ కార్డులు లక్షల సంఖ్యలో ఉన్నాయని పనికి హాజరు కాకుండా హాజరు వేసి పనికి గైర్హాజరైన వారి పేరిట హాజరైనట్లు రికార్డు చేయడం,కూలీల డబ్బుల విషయంలో కమిషన్ తీసుకొని పేదలకు పూర్తి వేతనం అందకుండా చేయడం జరిగాయని వాటికి అడ్డుకట్ట వేయడానికి ఈ పథకంలో సంస్కరణ తీసుకు వచ్చిందని అన్నారు. నూరు శాతం డిజిటలైజేషన్,ఆధార్ సీడింగ్,జియో టాగింగ్, ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ డిబిటి నిధుల వినియోగంపై కఠిన పర్యవేక్షణ,పనుల ఎంపికలో మార్పు సోషల్ ఆడిట్ లాంటివి గ్రామసభల ముందు జవాబుదారితనంగా ఉండడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేస్తే కాంగ్రెస్ నాయకులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి దిగజారుడుతనానికీ నిదర్శనమని ఆరోపించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. రాచర్ల రమేష్. ఈ కార్యక్రమ కో కన్వీనర్ గడ్డం చిన్న మల్లేశం. గుగ్గిళ్ళ గంగరాజు. కోను శ్రీనివాస్. సామ మైపాల్ రెడ్డి. పొన్నగంటి రమేష్. నల్గొండ అంజి. సాయి. పోరెడ్డి రంజిత్. ఆనందం. జనగం రాములు. కరబుజ చక్రం గౌడ్. బండారి రాజు. జిల్లాల రమేష్. సంఘ శంకర్. డబ్బు గోవర్ధన్ రెడ్డి. పంబాల గంగాధర్. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం.



మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 21 కామారెడ్డి జిల్లా బిచ్కుంద పట్టణ కేంద్రం లో జనసేన పార్టీ కార్యాలయన్ని బుధవారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్, మచ్చ సుధాకర్ ప్రారంభించారు. కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... జనసేన పార్టీని మరింత బలోపేతం దిశగా తీసుకెళ్లేందుకు ఈపార్టీ కార్యాలయం కేంద్రబిందువు అవుతుందని, జనసైనికులకు మరింత అండగా ఉంటూ వారికి భరోసా కల్పిస్తామని, ఈ కార్యాలయం నుండే భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించలన్నారు. రానున్న స్థానిక బిచ్కుంద పట్టణ పురపాలక ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేస్తామని అన్నారు.జనసేన పార్టీ నాయకులకు జనసైనికులకు శుభాకాంక్షలు తెలియజేసారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ బలోపేతం చేసే దిశగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా ఇంచార్జ్, మచ్చ సుధాకర్ ఆధ్వర్యంలో 50 మంది జనసేన పార్టీ లో చేరారు. జిల్లా ఇంచార్జ్, మచ్చ సుధాకర్ వారికి కండువా కప్పి ఆహ్వానించారు.

# విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలి: చేగుంట ఎంఈఓ నీరజ



చేగుంట, మన సాక్షి గొంతుక స్టాలిన్ నర్సింలు జనవరి 21సోషల్ ఫోరం ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల స్థాయిలో సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్ష నిర్వహించబడింది... ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేగుంట మండల విద్యాధికారి శ్రీమతి నీరజ గారు హాజరై.. విద్యార్థులు సాంఘిక శాస్త్ర అధ్యయనం ద్వారా నైతిక విలువలు పెంపొందించుకుంటారని, 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట నరసింహారావు, రఘుపతి,చల్లా లక్ష్మణ్, యాదగిరి, రవిబాబు, పద్మ, రమ్య శ్రీ సురేష్, ఝాన్సీ, చేగుంట మండల సోషల్ ఫోరం కన్వీనర్ పెంటా గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ టాలెంట్ టెస్టులో తెలుగు మీడియంలో ప్రథమ,ద్వితీయ,తృతీయ గౌతమ్, విష్ణు, ఇందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరీంనగర్, ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతి నాగ ప్రియ మోడల్ స్కూల్, ద్వితీయ, తృతీయ స్థానంలో భవాని, మయూరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడియరం జిల్లా స్థాయికి ఎంపికయ్యారు వారికి మండల విద్యాధికారి నీరజ గారి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.

# నిజాయితీ చాటుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది:




సత్తుపల్లి జనవరి 21 మనసాక్షి న్యూస్: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారం వద్ద స్కూటీ యాక్సిడెంట్ అయింది. సత్తుపల్లి విద్యానగర్ కు చెందిన కందుకూరి. సోమాచారి స్కూటీ దొంగతనం చేసి, చింతకాని పోలీస్ స్టేషన్లో మరొక కేసులో పరారీలో ఉండగా కిష్టారం వద్ద అదే స్కూటీకి యాక్సిడెంట్ అయ్యి కింద పడిపోయాడు. కాలికి తలకు బలమైన గాయం అయింది. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఈ యం టీ, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ పైలట్ షేక్.అన్వర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. కాలు నుండి కారుతున్న రక్తస్రావం అరికట్టి, అంబులెన్స్ లో ఎక్కించుకుని మెడ పట్టి (సి కాలర్ ) పెట్టి, సెలైన్ బాటిల్స్ ఇంజక్షన్స్, స్ప్లింటింగ్, చేసి సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుని వద్ద ఉన్న 4,500 రూపాయలను అతనిని వెతుకుతూ వచ్చిన చింతకాని ఎస్ఐ కి అందించడం జరిగింది. క్షతగాత్రునికి సంబంధించిన ఏటీఎం కార్డులు కారు తాళం అతని వస్తువులు అన్నీ అతని అన్న, కందుకూరి. ఆంజనేయులు కి అందించడం జరిగింది. నిజాయితీ చాటుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది. సకాలంలో స్పందించిన సత్తుపల్లి 108 సిబ్బందిని ఖమ్మం జిల్లా 108 సర్వీస్ మేనేజర్ అవులూరి. దుర్గాప్రసాద్ , మూడు జిల్లాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న షేక్. నజీరుద్దీన్ , కిష్టారం గ్రామస్తులు, చింతకాని పోలీసు సిబ్బంది అభినందించారు.

# సోషల్ టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోస్ అందజేసిన ఎంఈఓ సీతారాం మండల కన్వీనర్ నాగరాజు





మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి21 మెదక్ జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం తరపున మండల స్థాయిలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్టులో మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులకు సమకాలిన అంశాల పైన టాలెంట్ టెస్టులు నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పైన ఉంది విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి విద్యార్థులకు రాష్ట్రస్థాయి ప్రతిభ పరీక్షలను నిర్వర్తించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉంది మండల కన్వీనర్ నాగరాజ్ ఆధ్వర్యంలో మండల సాంఘిక ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కలిసి జెడ్పిహెచ్ఎస్ కుకునూరు పాఠశాల వేదిక నందు సాంఘిక ప్రతిభ పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి సీతారాం హాజరయ్యారు తెలుగు మాధ్యమం విజేతలు 1. పి వైష్ణవి టెన్త్ క్లాస్ కుకునూరు 2. ఇ. శివనిల టెన్త్ క్లాస్ మానేపల్లి 3. ఎ. నందిని టెన్త్ క్లాస్ మానేపల్లి ఆంగ్ల మాధ్యమం నుండి విజేతలు 1. సి వరుణ్ గౌడ్ టెన్త్ క్లాస్ కుకునూరు 2. శ్రీ హర్షిత టెన్త్ క్లాస్ బండపోసాన్ పల్లి3. సిహెచ్ దీపిక టెన్త్ క్లాస్ కుకునూరు వివిధ పాఠశాల నుండి ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను ప్రజలకు చాటి చెప్తాం



తిరుమలాయపాలెం జనవరి 21 //మన సాక్షి గొంతుక న్యూస్//తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను ప్రజలకు చాటి చెబుతామని దొడ్డి కొమరయ్య సినిమా డైరెక్టర్ మహాలంక సేనాపతి అన్నారు బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సహా నిర్మాతల చేరికల ఉద్దేశంతో దొడ్డి కొమరయ్య సినిమా డైరెక్టర్ మహాలంక సేనాపతి పర్యటన పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలోని దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ ప్రతి ఒక్కరికి స్వాగతం పలుకుతోంది ఈ నేపథ్యంలోని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సీనియర్ గాయకులు నటులు కొమ్ము రమేష్ సహకారంతో దొడ్డి కొమరయ్య సినిమా డైరెక్టర్ మహాలంక సేనాపతి గారు సబ్బండ వర్గాల ప్రజల ఆత్మగౌరవంతో తెరకెక్కించాలని కనుమరిగిపోయిన తెలంగాణ వీరుల చరిత్రలు త్యాగాలు ఈ సమాజానికి తెలియజేయాలని దొడ్డి కొమరయ్య జీవిత కష్టసుఖాలను గురించి వివరించారు ఈ సహా నిర్మాతల ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు నటులు సహ నిర్మాత కొమ్ము రమేష్ గారు జబర్దస్త్ డైరెక్టర్ పెరుగు విజయ్ గారు తెట్టెలపాడు సర్పంచ్ చిర్రా నరసమ్మ పిండిప్రోలు గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త తెట్టెలపాడు గ్రామ ప్రజలు పాల్గొని ఆయా జిల్లాల వాల్ పోస్టర్ విడుదల చేయటం జరిగింది కార్యక్రమంలో దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ ఖమ్మం జిల్లా కన్వీనర్ దామల్ల జయ, దొడ్డి కొమురయ్య సినిమా సహా సహ నిర్మాతలు రావుల శ్రీనివాస్, భూక్యా కృష్ణ, భూక్యా బాలాజీ, దేశ బోయిన రాము తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్: ఎమ్మెల్యే దంపతులు విస్తృత పర్యటన







సత్తుపల్లి జనవరి 21 మన సాక్షి న్యూస్:ప్రజా సమస్యలపై ప్రత్యక్ష స్పందన. సీఎం కప్ క్రీడలకు ఘన ప్రారంభం.సత్తుపల్లి పట్టణం, మండలంలో బుధవారం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. సత్తుపల్లి పట్టణం 6వ వార్డులో మాజీ వైస్‌చైర్మన్ తోట సుజలారాణి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. వార్డులోని వివిధ కాలనీల్లో నివసిస్తున్న ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మాధురి ఫంక్షన్ హాల్ సమీపంలోని రహదారి, రాజ బాపయ్య హాస్పిటల్ రోడ్డు ప్రాంతాల్లోని రహదారులు, డ్రైనేజీలు, భవనాలకు ఆనుకుని ఉన్న విద్యుత్ లైన్లను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు.అలాగే చింతలపాటి రోడ్డులో నివసిస్తున్న వంగ శ్రీనును అనారోగ్య కారణంగా పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.అనంతరం సత్తుపల్లి మండలంలోని కిష్టారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కిష్టారం, చెరుకుపల్లి, యాతలకుంట గ్రామాల పాఠశాల క్రీడాకారులతో కలిసి నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే రాగమయి ప్రారంభించారు. వాలీబాల్ పోటీలకు టాస్ వేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు వాలీబాల్ ఆట ఆడారు. అలాగే రుద్రాక్షపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో రుద్రాక్షపల్లి, కాకర్లపల్లి, బుగ్గపాడు, రేగళ్లపాడు గ్రామాల పాఠశాల క్రీడాకారులతో కలిపి నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ పోటీలను ప్రారంభించి టాస్ వేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ రెండు కార్యక్రమాల్లో మాట్లాడుతూ పల్లెల నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలన్న లక్ష్యంతో,ఐ యం జి -20260121-బౌా0054 ఐ యం జి -20260121-బౌా0051తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి క్రీడా కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని పేర్కొన్నారు.



## ఆటో యూనియన్ కు ట్రాఫిక్ నిబంధనల వివరిస్తున్న, సీఐ,శ్రీహరి.

సత్తుపల్లి జనరల్ 21 మన సాక్షి న్యూస్సత్తుపల్లి టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో ఎర్రివే అలివేర్, ప్రోగ్రాం లో భాగంగా సత్తుపల్లి టౌన్ సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఈరోజు సత్తుపల్లి బస్ స్టాండ్‌లో ఆటో యూనియన్‌కు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇప్పటి నుంచి ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తామని వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## పార్థివ దేహానికి,నివాళులర్పించిన రాగమయి దయానంద్:





సత్తుపల్లి జనవరి 1 మన సాక్షి న్యూస్:సత్తుపల్లి పట్టణం. జలగం పార్క్ ఎదురుగ, అపార్ట్మెంట్ వాసి జలీల్, రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు, వారి స్నేహితులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన.సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



### తూప్రాన్ మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా

## ఎగరడం ఖాయం

మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి 21 మెదక్ జిల్ల తూప్రాన్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు గెలుచుకుని మున్సిపల్ పాలనను కైవసం చేసుకుంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం తూప్రాన్ పట్టణంలో "గడపగడపకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ఇంటింటికి కాంగ్రెస్" అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షా రెడ్డి, తూప్రాన్ ఇంచార్జ్ నర్సారెడ్డి, రాష్ట్ర నాయకుడు ఎలక్షన్ రెడ్డి పాల్గొని ప్రజలతో నేరుగా మాట్లాడారు. తూప్రాన్ మున్సిపాలిటీలోని 3, 14,15, 6, 12, 13, 16 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి డీజే సౌండ్లతో భారీ ప్రచారం చేపట్టారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న కౌన్సిలర్లు అందరూ చైర్మన్ పదవికి అర్హులేనని తెలిపారు. చైర్మన్ అభ్యర్థి ఎంపికను పార్టీ హైకమాండ్ నిర్ణయించి అధికారికంగా ప్రకటిస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచిన కేసీఆర్ గత 12 సంవత్సరాలుగా తూప్రాన్‌కు ఒక్కసారి కూడా రాలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కుటుంబ కలహాలతో ఇబ్బందుల్లో పడిందని, ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్ రాజకీయంగా 'దుకాణం మూసుకోవాల్సిన సమయం వచ్చిందని' వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో నాచారం దేవాలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా, తూప్రాన్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు పెంట గౌడ్,ఇస్లాంపూర్ సర్పంచ్ సంతోష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణ గుప్తా, శ్రీనివాస్, దుర్గం నాగేష్, మామిడి వెంకటేష్,కొక్కొండ దీపక్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, చిన్న నాగరాజుగౌడ్, మోత్కు దుర్గాప్రసాద్, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విట్టల్ రెడ్డి, నర్సింగ్ రావు,ప్రశాంత్,శ్రీకాంత్,ముక్కందం నర్సింలు నాగరాజు , శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి సమక్షంలో మాజీ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, మహేష్ బిఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో గులాబీ జెండా ఎగరాలని, చైర్మన్ పీఠం దక్కించుకోవాలని అన్నారు. నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, న్యాయవాది ఉపేందర్ రెడ్డి, యూత్ లీడర్ ఎజాస్ ఉన్నారు.

### శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు

## భానుప్రకాష్ రెడ్డికి ఆహ్వానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి రావాలని బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు బ్రానుప్రకాష్ రెడ్డిని తిరుపతిలోని వారి నివాసంలో శివాలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి మర్యాదపూర్వకంగా కలిసి, స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, చిత్రపటాన్ని బహుకరించి ఆహ్వానించారు. హైదరాబాద్ వచ్చినప్పుడు పురాతన మరకత శివాలయాన్ని దర్శించుకుంటానని భానుప్రకాష్ రెడ్డి తెలిపినట్టు దయాకర్ రాజు చెప్పారు.



## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 21** హైదరాబాద్ కాచిగూడ లోని టూరిస్ట్ ప్లాజాలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకుల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి జి దేవరాజన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పోటీ చేస్తుందని సింహం గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మున్సిపల్ ఎన్నికల లో సింహం గుర్తు జెండా ఎగురవేయాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గడపగడపకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని తీసుకువెళ్లాలని ఆయన కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర నాయకులు అధికార పార్టీ నీ నిలదీసి సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ యొక్క ప్రతి కార్యకర్త ను కలుపుకొని పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన నాయకులను కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ కన్వీనర్ జోజి రెడ్డి హైదరాబాద్ కన్వీనర్ సయ్యద్ తోఫీక్ అలీ కంట్రోల్ కమిటీ చైర్మన్ అందే బీరయ్య సెంట్రల్ కమిటీ మెంబర్ రవి ప్రసాద్ రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జ్ రాములు యాదవ్ సీనియర్ నాయకులు దేశ్ పాండే మీడియా ఇంచార్జ్ టి రాజగోపాల్ మరియు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఊరకుంట చేపల చెరువుకు వేలం పాట నిర్వహించాలి..



**(మన సాక్షి గొంతుక) జనవరి 21,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు.**అశ్వాపురం మండలం అమ్మగారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో కుమ్మరిగూడెం రెవెన్యూ గ్రామంలో కుమ్మరిగూడెం ఊరకుంట చెరువులో ఒక రైతు చేపల పెంపకం చేపట్టారు ఈ యొక్క చేపల రక్షణ కొరకు చెరువు చుట్టూ బైండింగ్ వైర్ తో రెండు వరుసలు అమర్చి ఆ యొక్క వైరుకు 11ఎజ విద్యుత్ లైన్ ను కనెక్షన్ ఇస్తున్నారు రాత్రి వేళల్లో ఎవరైనా చేపలు వేటకు వస్తారని ఈ యొక్క చర్యకు పాల్పడుతున్నారు ఈ యొక్క చెరువుకు ఆ రైతుకి ఎటువంటి హక్కుభుక్తములు లేకుండానే చేపలు పెంపకం చేపట్టి గ్రామస్తుల సాంప్రదాయంగా ప్రతి సంవత్సరం చేపలు పట్టుకునే ఆనవాయితికి ఆటంకంగా ఉన్నారు ఈ యొక్క రైతు ఆగడాలకు గ్రామస్తులంతా ప్రతి సంవత్సరం పట్టుకుని చేపలను కోల్పోయారు ఈ విషయంని రెవెన్యూ అధికారులు సొరవ తీసుకొని ఈ యొక్క రైతుకి కౌన్సిలింగ్ ఇచ్చి ఈ యొక్క చెరువులో చేపలను వేలం వేయాల్సిందేగా ప్రజలు కోరుతున్నారు అధికారులు కలగజేసుకొని చెరువులో చేపలు వేలం వెయ్యకుంటే గ్రామస్తులు ముఖ్యముగా ఆ చెరువు చేపలను పట్టడానికి సిద్ధమవుతారు కావున రైతు మధ్య గ్రామస్తుల మధ్య గొడవ కాకా ముందే రెవెన్యూ అధికారులు ఆ యొక్క చెరువును వేలం వేయాల్సిందిగా గ్రామస్తులు కోరుతు మీడియా దృష్టికి తీసుకువచ్చారు కాబట్టి అధికారులు తక్షణమే ఈ యొక్క చెరువును స్వాహా చేసి పంచనామ చేసి వేలం వేయాల్సిందిగా గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నారు

### గుర్రంపోడు తహసీల్దార్‌ను కలిసిన లైసెన్స్‌డ్

## సర్వేయర్ పగిళ్ల రమేష్




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల నూతన తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్. కరుణ శ్రీ ని ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్వేయర్ పగిళ్ల రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి పోర్టల్ పనులలో సర్వేయర్ల అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో భూముల సర్వే మరియు సరిహద్దుల గుర్తింపు కోసం అత్యాధునిక డిజిటల్ పరికరాలను వినియోగించాలని సూచించారు. భూముల సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించడంతో పాటు, గ్రామ నక్షాలు, సర్వే స్కెచ్‌లు మరియు క్షేత్ర కొలతల పుస్తకం (ఎఫ్.ఎమ్.బి) తయారీపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని ఆదేశించారు.సర్వే నిర్వహణలో ఏవైనా పొరపాట్లు లేదా తేడాలు గమనించినట్లయితే వెంటనే మండల సర్వేయర్‌కు సమాచారం అందించాలని ఆమె తెలిపారు. మండలంలోని భూ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, ప్రజలు సర్వేయర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తహసీల్దార్ కరుణ శ్రీ కోరారు.

# పిండిప్రోలు, జల్లేపల్లిలో సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం



**తిరుమలాయపాలెం జనవరి 21 //మన సాక్షి గొంతుక న్యూస్//సీఎం** కప్పు ఆటల పోటీలు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు, జల్లేపల్లి గ్రామంలో బుధవారం నాడు పిండిప్రోలు సుబ్లేడు జల్లేపల్లి గ్రామాల్లో  జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సీఎం కప్ క్రీడా పోటీలను పిండిప్రోలు  గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త  ఉప సర్పంచ్ చామకూరి రాజు సుబ్లేడు గ్రామ సర్పంచ్   గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్ల కిరణ్ కుమార్ జల్లేపల్లి గ్రామ సర్పంచ్ అన్నపర్తి రవి రిబ్బన్ కట్ చేసి ఆటల పోటీలను ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ లు మాట్లాడుతూ సీఎం కప్పు ఆటల పోటీలు గ్రామీణ యువత ప్రతిభను రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చే లక్ష్యంతో సీఎం కప్  ఆటల పోటీలు ఈనెల 17 నుంచి అధికారికంగా  రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని తెలిపారు. ఇవి కేవలం క్రీడలు మాత్రమే కాదు ఇది యువతకు, మహిళలకు, చిన్నారులకు శిక్షణ  ప్రతిభ చూపే వేదిక అని కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ  శ్రీనివాస్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దారా రాజేష్, బాబు, సీతారాం రెడ్డి,  పి గోపాల్ రావు, ఫిజికల్ డైరెక్టర్ ఎస్ సుజాత, పిఈటి షేక్ షబల మాట్లాడుతూ ఈ యొక్క క్రీడాలను మూడు రకాలుగా విభజించారని సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ లుగా విభజించారని వీటిలో గెలిచిన వారికి పథకాలతో పాటు నగదుకూడ ఇస్తారని, గెలుపొందిన వారు మండల స్థాయికి నియోజకవర్గస్థాయికి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయికి రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని ఆయన తెలియజేశారు. మన గ్రామస్థాయి పిల్లలు రాష్ట్రస్థాయిలో గెలుపొంది పథకాలు తేవాలని ఆయన ఆకాంక్షించారు.  యొక్క ఆటల పోటీలు జనవరి 17 నుండి 22 వరకు గ్రామస్థాయిలో 28 నుండి 31 వరకు మండల స్థాయిలో ఫిబ్రవరి3 నుండి 7 వరకు నియోజకవర్గస్థాయిలో 10 నుండి 14 వరకు జిల్లా స్థాయిలో 19 నుండి 26 వరకు రాష్ట్రస్థాయిలో ఈ యొక్క ఆటల పోటీలు నిర్వహించబడతాయని హెడ్ మాస్టర్ తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి టి రాము రమేష్, రాజ్ కుమార్, గ్రామ ఉపసర్పంచ్ లు చామకూరి రాజు రేఖ భద్రకాళి, అంగన్వాడి టీచర్ ఎస్  పద్మ గ్రామ కాంగ్రెస్ నాయకులు వార్డ్ మెంబర్లు తేజావత్ ఉపేందర్, తురక వేణు పప్పుల ఉపేందర్ చామకూరి  రేణుక పదముత్తు  సుమలత  దొడ్డ గురవయ్య  టిఆర్ఎస్ యూత్ నాయకులు చామకూరి శరత్ చామకూరి సునీల్ కాంగ్రెస్ నాయకులు సిపిఎం నాయకులు చల్లా వెంకటేశ్వర్లు రామనబోయిన రవి  పిట్టల పాపారావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆరవ వార్డు బరిలో వన్నెపాగ ఉషా విజయ్ కుమార్



వన్నెపాగ ఉషా విజయ్ కుమార్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**బిఆర్ఎస్ పార్టీ తరపున ఆరవ వార్డు అభ్యర్థిగా వన్నెపాగ ఉష విజయ్ కుమార్ బరిలోకి దిగనున్నారని స్థానిక రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ కొనసాగుతోంది. దాదాపు ఇరవై సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన ఆమె భర్త రాజకీయాలను పదవిగా కాకుండా ప్రజాసేవగా భావిస్తూ ముందుకు సాగిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా విజయ్ కుమార్ పేరు వార్డులో బలంగా నిలిచింది. మాటలకన్నా పనులే ఎక్కువగా మాట్లాడా అన్న సిద్ధాంతంతో, నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ పనిచేయడం ఆయన రాజకీయ జీవితానికి ప్రధాన లక్షణంగా మారింది. విజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం చిన్న శంకర్‌పల్లి ప్రజలతో మమేకమై సాగిన ప్రయాణం. చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య వరకూ ప్రజలు నేరుగా ఆయనను సంప్ర దించగలరన్న నమ్మకం ఉండటమే ఆయనకు ఉన్న ప్రధాన బలం. ప్రత్యేకంగా రైతుల పట్ల విజయ్ కుమార్ చూపిన నిబద్ధత ఆయన రాజకీయ జీవితంలో కీలకమైన అధ్యా యంగా నిలిచింది.మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో ఉన్న అత్యంత సన్నిహిత సంబంధాలు విజయ్ కుమార్ ప్రజాసేవకు మరింత బలం చేకూర్చాయి. విజయ్ కుమార్ వ్యక్తిత్వంలో మరో ప్రత్యేకత ఆయన మృదుస్వభావం రాజకీయాల్లో ఉన్నప్పటికీ అహంకారంలేకుండా, ప్రతి ఒక్కరితో కలిసిపోయే మనస్తత్వం ఆయనకు ప్రజల్లో మంచి పేరు తెచ్చిపెట్టింది. చిన్న వాడైనా, పెద్దవాడైనా సమానంగా గౌరవించేతత్వం, సమస్యను ఓపికగా విని పరిష్కారం కోసం ప్రయత్నం చేగుణం ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేసింది. ప్రజల ఆనందాలు –వేదనలను తనవిగా భావిస్తూ, వారి మధ్యే ఉండి సేవ చేయడమే తన రాజకీయ ధర్మంగా ఆయన భావిస్తారు. తాను చేసిన మంచి పనులే తనకు రాజకీయంగా విజయాన్ని తీసుకువస్తాయన్న గాఢ విశ్వాసంలో ఆయన ముందుకు సాగుతున్నారు.డబ్బు, హడావుడి రాజకీయాలకు దూరంగా ఉండి, నైతిక విలువలతో రాజకీయాలు చేయాలన్న ఆలోచన ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతోంది. మాటలకన్నా పనులే ఎక్కువగా మాట్లాడే నాయకుడిగా ఆయనకు విశేషమైన గౌరవం ఉంది. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ నుంచి ఆరవ వార్డు అభ్యర్థిగా తన సతీమణికి కచ్చితంగా టికెట్ వస్తుందన్న ఆశాభావంతో విజయ్ కుమార్ ఉన్నారు. పార్టీ కోసం సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేసిన నాయకుడిగా, ప్రజల్లో విశాలమైన నమ్మకం సంపాదించిన వ్యక్తిగా ఆయన సతీమణికి అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ స్థానికంగా బలంగా వినిపిస్తోంది. పార్టీ టికెట్ దక్కితే, తన అనుభవం, సేవా దృక్పథం, ప్రజలతో ఉన్న అనుబంధంతో ఆరవ వార్డును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్థానని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. యువతకు అవకాశాలు కల్పించడం, పేదల సంక్షేమం, రైతుల సమస్యల పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం ఆయనలో స్పష్టంగా కనిపిస్తోంది.

# సీఎం కప్ గ్రామస్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం



**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి 21** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని భుజరంపేట క్లస్టర్‌లో గ్రామస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలకు గ్రామస్థాయిలో మంచి స్పందన లభిస్తోంది.ఈ క్రీడా పోటీలను స్థానిక గ్రామ సర్పంచ్ శ్రీనివాస్  మరియు ఉప సర్పంచ్ గోపాల్  కలిసి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యంపై అవగాహన పెరుగుతాయని తెలిపారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల వరకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ గ్రామస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో భుజరంపేట క్లస్టర్‌కు చెందిన వెంకటాపూర్ (దీ), భుజరంపేట, కుక్కుట్లపల్లి, పీరియతాండ, మంతయిపల్లి తండా గ్రామాల యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో, ఇతర క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించగా, ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది.ఈ పోటీల్లో విజయం సాధించిన జట్లను ఈ నెల 28 నుండి 31 తేదీల వరకు నిర్వహించనున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్థాయిలో గెలుపొందిన జట్లు మండల స్థాయిలో తమ ప్రతిభను చాటుకొని మరింత ముందుకు సాగేందుకు ఇది మంచి అవకాశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునిత, వెంకటాపూర్ సర్పంచ్ దుర్గమ్మ సత్తయ్య, కుక్కుట్లపల్లి సర్పంచ్ కుమార్,  గ్రామ కార్యదర్శి రాజిరెడ్డి, పిడి శేఖర్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.గ్రామస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు యువతలో క్రీడా చైతన్యం పెంచడమే కాకుండా, గ్రామాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ తరహా క్రీడా కార్యక్రమాలు కొనసాగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.



## మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 21.

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుసేగం  భూమయ్య మాదిగ   గెలుపు పొందిన మాదిగ జాతిలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్ గా సన్మానం చేసినందుకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రూసేగాం భూమయ్యకు రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఘనంగా సన్మానించి అభినందించారు. రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశంలో జుక్కల్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మద్నూర్ మండల అధ్యక్షులు శంకర్ మాదిగ పెద్ద కొడప్ గల్ మండల అధ్యక్షులు రవీందర్ మాదిగ సీనియర్ నాయకులు అంబయ్య  సీనియర్ నాయకులు లక్ష్మణ్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు సాయిలు  మారుతీ సార్ ఎమ్మార్పీఎస్ తదితరులు పాల్గొన్నారు.



### కల్వర్టు మరమ్మతుల పనులు ప్రారంభించిన

# సర్పంచ్ జయప్రసాద్



**మన సాక్షి/మల్యాల ప్రతినిధి, ఎన్, శ్రీనివాస్**మల్యాల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల 11వ వార్డులో గతంలో కురిసిన వర్షాల కారణంగా కల్వర్టు పూర్తిగా శిథిలవస్తకు చేరి గుంతలు పడటం జరిగింది. బుధవారం గ్రామ సర్పంచ్ బొట్ల జయప్రసాద్ స్థానిక11 వార్డు సభ్యులు శనిగరపు తిరుపతి కలిసి నూతనంగా పనులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈవో శ్రీకాంత్, ఏయ్ ఇబ్రహీం, ఉప సర్పంచ్ వినయ్,వార్డు సభ్యులు మల్యాల గణేష్ , పోతరాజు శ్రీనివాస్, కావేరి, రఘు నవీన్, బొబ్బిలి రేణుక వెంకటస్వామి, లహరి,రమణ, అశ్విని,మంజుల, లావణ్య  తదితరులు పాల్గొన్నారు.



# గులాబీ తీర్థం పుచ్చుకున్న తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్...

**మన సాక్షి గొంతుక/తొర్రూరు జనవరి 22.**తొర్రూరు మున్సిపల్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్  పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో 16 వార్డులను గెలుచుకునే విధంగా పావులను కలుపుతోంది. తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ను బి ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించి మున్సిపల్ ఎన్నికలలో నాయకులు కార్యకర్తల తోపాటు పార్టీ కోసం శ్రమించి పార్టీ కౌన్సిలర్ గా మున్సిపల్ చైర్మన్ ను ఎన్నుకునే విధంగా చూడాలని మచ్చ సురేష్ తో పాటు పార్టీ నాయకులను మాజీ మంత్రి దయాకర్ రావు కోరారు. బుధవారం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన మచ్చ సురేష్ చేరిక కోసం పట్టణ కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున సభకు హాజరయ్యారు. మచ్చ సురేష్ గతంలో రెండు పర్యాయాలు చాంబర్ ఆఫ్ అధ్యక్షునిగా వ్యాపార వర్గాల, పట్టణ ప్రజల అందరితో పరిచయం ఉన్న వ్యక్తిగా అతనికి కి ఉన్న మంచి వ్యక్తిత్వం వలన భారత రాష్ట్ర సమితికి కలిసొచ్చే విధంగా మున్సిపల్ ఎన్నికలలో ఎలాగైనా ఇదివరకు ఉన్న నాయకులతోపాటు కొత్తగా వచ్చిన నాయకులతో సముష్టిగా సమన్వయంతో పనిచేసి తొర్రూర్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకున్న విధంగా కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి. సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు రామిని శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, హనుమండ్ల ప్రదీప్ రెడ్డి, ఎన్నంనేని శ్రీనివాసరావు, చకినాల మణిరాజ్, ధరావత్ జై సింగ్, రాయిశెట్టి వెంకన్న, తూర్పాటి రవి, పేర్ల జంపా, తదితరులు పాల్గొన్నారు.

సుబ్లేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రెండో

# సీఎం కప్ క్రీడలు

**తిరుమలాయపాలెం జనవరి//21మన సాక్షి గొంతుక న్యూస్//**తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రెండో సీఎం కప్ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన సీఎం కప్ క్రీడల కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నారు.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ సూచనలతో గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి రెడ్డి రిబ్బన్ కట్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పోషకాహారం, సాయంత్రం స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్,దోమల శ్యామల ,ఉపేంద్ర ,మెట్టు అనిల్ కుమార్, భూక్యా సతీష్, సంగబత్తుల సుమన్ రెడ్డి,హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి. గోపాల్ రావు పాల్గొన్నారు



# ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ



**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి 21** మెదక్ జిల్లా కౌడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మరియు ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు కౌడిపల్లి పోలీస్ శాఖ విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులు, పాదచారులు, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలంటూ పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, 20242025 సంవత్సరంలో కౌడిపల్లి పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కాలంలో మొత్తం 400 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. అంతేకాకుండా ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు 48 ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో రోడ్డు నిబంధనలు, వాహన భద్రతా చర్యలు, ప్రమాదాల నివారణపై విస్తృతంగా వివరించామని తెలిపారు.గత సంవత్సరం కౌడిపల్లి పరిధిలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదాల్లో 25 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, మరో 27 మంది తీవ్రంగా గాయపడినారని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం చేయకపోవడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వంటి నిర్లక్ష్య ధోరణులను పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను గౌరవించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ వినియోగించాల్సిందేనని అధికారులు సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారని హెచ్చరించారు.పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించాలని తెలిపారు. విద్యార్థులు చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారాలని కోరారు.రోడ్డు భద్రత అనేది పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామూహిక బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు. ప్రజల సహకారం ఉంటేనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.చివరిగా, మీ ప్రాణాలు మీ కుటుంబానికి అమూల్యమైనవి ట్రాఫిక్ నియమాలు పాటించండి, సురక్షితంగా ప్రయాణించండి అని పోలీస్ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

చేగుంట మండలం వడియారం రైల్వే స్టేషన్‌లో

# రిజర్వేషన్ కౌంటర్ ప్రారంభం



**చేగుంట మన సాక్షి గొంతుక స్టాలిన్ నర్సింలు జనవరి 21** చేగుంట మండలం వడియారం రైల్వే స్టేషన్‌లో రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూచేగుంట, నార్సింగి, వడియారం ప్రాంతాల్లో పరిశ్రమలు పెరుగుతున్న నేపథ్యంలో ఇక్కడి ప్రజలకు రైల్వే రిజర్వేషన్ కౌంటర్ అవసరం ఎంతో కాలంగా ఉందన్నారు. తాను దుబ్బాక ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచే ఈ డిమాండ్ కొనసాగుతుండగా, నేడు అది నెరవేరడం సంతోషకరమని తెలిపారు.ఈ రిజర్వేషన్ కౌంటర్ ద్వారా ఉత్తర భారతదేశానికి, ముఖ్యంగా బీహార్, మహారాష్ట్ర, ఒరిస్సా వంటి ప్రాంతాలకు వెళ్లే కూలీలు, ప్రయాణికులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల బిజెపి అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు చింతల భూపాల్, చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ,కరణం గణేష్, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

# బిజెపి నూతన అధ్యక్షునికి హృదయపూర్వక శుభాకాంక్షలు



**తిరుమలాయపాలెం జనవరి 21 //మన సాక్షి గొంతుక న్యూస్//**అతి చిన్న వయసులోనే పార్టీ పగ్గాలు చేతుల పట్టుకు తీసుకున్న యువ నాయకుడు నితిన్ నబిన్ బిజెపి నూతన జాతియ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం ప్రతి కార్యకర్తకు గర్వకారణం. శ్రమ క్రమశిక్షణ సిద్ధాంతాలపై అంచలంచలమైన నమ్మకంతో ఎదిగిన నాయకత్వానికి ఇది నిదర్శనం.దేశ రాజకీయాల్లో యువతకు కొత్త దిశ చూపేలా నితిన్ నాయకత్వం బిజెపిని మరింత బలమైన శక్తిగా నిలబెడుతుందని విశ్వాసం ఉంది. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లడంలో ఆయన పాత్ర కీలకంగా మారనుంది. బకింగ్ పూర్ నుంచి బిజెపి పగ్గాల వరకు నితిన్ నవీన్ ప్రస్థానం :..బీహార్ రాష్ట్ర రాజకీయాల్లో బకింగ్ పూర్ నియోజకవర్గం నుంచి వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఏకైక నాయకుడు నితిన్ నబీన్. ప్రజల విశ్వాసమే తన బలమని నిరూపిస్తూ ప్రతి ఎన్నికలను విజయం సాధించిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు సంపాదించినాడు.ఎమ్మెల్యేగా మాత్రమే కాదు పార్టీకి కట్టుబడి పని చేసిన నాయకుడిగా ఎన్నో ఉన్నత పదవులు నిర్వర్తించినారు.శాసనసభలోను పార్టీ వ్యవహార వ్యవస్థలోను తమ సామర్థ్యాన్ని చాటుకున్న నితిన్ నబీన్ చివరకు పార్టీ పగ్గాలు చేతిలో తీసుకుని స్థాయికి ఎదిగినారు. కార్యకర్తల నుంచి నాయకత్వం వరకు సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో నితిన్ నబీన్ నిలబెట్టుకున్నది ఒక్కటే ప్రజల నమ్మకం పార్టీ సిద్ధాంతాల పట్ల అంచలంచల విశ్వాసం అదే ఆయనను ఈ స్థాయికి చేర్చిన అసలైన శక్తి నూతనంగా బిజెపి జాతీయ అధ్యక్ష పదవి చేపట్టిన నితిన్ నబీన్ కు శుభాకాంక్షలు తెలుపుతూ తిరుమలాయపాలెం మండలం ప్రధాన కార్యదర్శి నలగట్టి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఖమ్మం జిల్లాలో కాషాయ జెండాను రెపరెపలాడించే బాధ్యతను ప్రతి కార్యకర్త భుజాలపై వేసుకొని పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నూతన అధ్యక్షునికి మరొకసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ విజయాల బాటలో మరింత ముందుకు సాగాలని నల్లగట్టు శ్రీను తెలియజేశారు

# పశువుల దాన దుకాణమును ప్రారంభించిన ఎమ్మెల్యే..



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** యువత స్వయం ఉపాధితో ఎదగాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్వాల ఎల్లయ్య తన కుమారుడు విజయ్ ఏర్పాటు చేసుకున్న పశువుల దాన దుకాణమును మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులుతో కలిసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి శాలువలతో సన్మానం చేశారు. కొబ్బరికాయలు కొట్టి రిబ్బన్ కట్ చేసి షాప్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత బిజినెస్ రంగంలో రాణించి, ఉన్నంత స్థాయికి ఎదగాలి అని తెలియజేశారు. యువతకు ఎప్పుడు తన సహకారం ఉంటుందని అన్నారు.యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ప్రైవేట్ రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి, ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఎండి ఫిరోజ్, బోడిగం చంద్ర రెడ్డి, ఇర్రి రమణారెడ్డి,గంగం సతీష్ రెడ్డి, చల్లశ్రీనివాసరెడ్డి, కల్లూరి అనిల్ రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, సర్పంచులు మద్దికుంట రాధా, పేరబోయిన కళ్యాణి పరుశురాములు, ఎండి ఆజాం, ఆరేరవికుమార్, చంద్రకళ స్వామి, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి,ఉప సర్పంచ్లు,వార్డు మెంబర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా గోపాలమిత్ర సంఘం అధ్యక్షులుగా

# యాటెల్లి ఆంజనేయులు

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా గోపాలమిత్ర సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లా గోపాలమిత్ర కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశంలో గోపాలమిత్ర సంఘం కమిటీని ఎన్నిక నిర్వహించగా జనగామ జిల్లా గోపాలమిత్ర సంఘం అధ్యక్షులుగా యాటెల్లి ఆంజనేయులు ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కొంపల్లి నాగేష్ ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు చండి కుమార్ ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది .ప్రధాన కార్యదర్శిగా కొంపేల్లి పర్షరాములు,కోశాధికారి రాగిరి సమ్మయ్య ని ఎన్నుకోవడం జరిగింది .సహాయ కార్యదర్శిగా నునావత్ జాగ్మల్ గారిని ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నిక ను జనగామ జిల్లా గోపాలమిత్ర సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక జనగామ జిల్లా గోపాలమిత్ర సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గోపాల మిత్రుల అభివృద్ధికి కృషి చేస్తానని , సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం మార్గం చూపుతానని అన్నారు